## :: " సుందరకొండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 23.03.2021 ::

01. పల్లవి : కంటి నఖిలాండ కర్తనధికుని గంటి ।
కంటి నఘములు వీడుకొంటి నిజమూర్తి గంటి ॥ ॥ కంటి ॥

02. చరణం : మహనీయ ఘన ఫణామణుల శైలము గంటి ।
బహు విభవముల మంటపములు గంటి ।
సహజ నవరత్న కాంచన వేదికలు గంటి ।
రహివహించిన గోపురంబులవె కంటి ॥ ॥ కంటి ॥

03. చరణం : పావనంబైన పాపవినాశనము గంటి ।
కైవశంబగు గగన గంగ గంటి ।
దైవికపు పుణ్య తీర్థములెల్ల పొడగంటి ।
కోవిదులు కొనియాడు కోనేరుగంటి ॥ ॥ కంటి ॥

04. చరణం : పరమ యోగీంద్రులకు భావగోచరమైన ।
సరిలేని పాదాంబుజములు గంటి ।
తిరమైన గిరిచూపు దివ్య హస్తము గంటి ।
తిరు వేంకటాచలాధిపు చూడగంటి ॥ ॥ కంటి ॥

\- - -